# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 4 | సంచిక: 125 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం14 ఆగస్టు 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


### ఢిల్లీ పేలుళ్ల వెనుక

# అల్‌ఖైదా అనుబంధ సంస్థ

**ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి**

**న్యూఢిల్లీ, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ కుట్ర ఉందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించినట్లు సమాచారం. 2025 నవంబర్‌లో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు ..మిగతా 2లో



### లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు

# పాక్ అండ

**పాక్‌వైపు కన్నెత్తితో భారత్ సర్వనాశనం తప్పదు**

**అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రేలాపన**

**న్యూఢిల్లీ, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

పంద్రాగస్టు వేడుకలను రెండు రోజుల్లో భారత్ జరుపుకోనుంది. అలాంటి వేళ.. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఎ తైబా చీఫ్‌పై పాకిస్థాన్ మాజీ మంత్రి, అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు ..మిగతా 2లో






### ఇందిరమ్మ ఇళ్ల టవర్స్

# శంకుస్థాపన

**మీరు కొనుకున్న భూమి ఎక్కడికీ పోదు..**

**నేనే రిజిస్ట్రేషన్ చేయిస్తా: సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలనీలో ప్రసంగిస్తూ ఇళ్ల నిర్మాణం, భూక్రమబద్ధీకరణపై ప్రజలకు హామీ ఇచ్చారు. భూమికి సంబంధించిన డబ్బులు ఏమీ తీసుకోవడం లేదని, ఇల్లు పూర్తయిన తర్వాత మాత్రమే రూ. 5 లక్షలు చెల్లించాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రిజిస్ట్రేషన్ చార్జీలను కూడా మినహాయిస్తున్నట్లు ప్రకటించారు. 22ఎ నిబంధనల కింద ఉన్న భూములకు తనదే పూర్తి భరోసా అని, కోర్టు కేసులు ఉన్నవి మినహా మిగిలిన భూములన్నింటినీ రిజిస్ట్రేషన్ చేయిస్తానని సీఎం హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కూకట్‌పల్లిని ప్రత్యేకంగా చూసి అభివృద్ధి చేస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. పైసా ఖర్చు లేకుండా తనను ఎంపీగా గెలిపించిన కూకట్‌పల్లి ప్రజల రుణం తీర్చుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే హౌసింగ్ బోర్డు కాలనీలు నిర్మితమయ్యాయని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించిన ఆయన.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఊరవతల ఇళ్లు కట్టి ప్రజలను ఉపాధికి దూరం చేశారని ధ్వజమెత్తారు. పదేళ్ల కేసీఆర్ పాలనకు, తమ ప్రభుత్వం పూర్తి చేసిన పనులకు మధ్య ఉన్న తేడాను ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు గానూ తమ ప్రభుత్వం నెలకు రూ. 7 వేల కోట్లు వడ్డీలు కడుతోందని వెల్లడించారు. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ..మిగతా 2లో

### మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన

# ఘనత కాంగ్రెస్‌దే

**కార్యకర్తలకు సీఎం పిలుపు...**

**ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్‌లా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలని విజ్ఞప్తి**

**మైనార్టీల ప్రతిభా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి**






**హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ..మిగతా 2లో

### రాయదుర్గం భూ వేలాన్ని

# వెంటనే ఆపాలి


**ప్రభుత్వ భూముల జాడలేకుండా మాయం**

**సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ**



**హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ భూముల అమ్మకాలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భూముల అమ్మకాలపై ప్రశ్నలు సంధిస్తూ సీఎంకు హరీశ్ లేఖ రాశారు. 'ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నావు' అంటూ ఫైర్ అయ్యారు. కంచ గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడిక్కడ భూములు అమ్మే కుట్రలు ..మిగతా 2లో



# ప్రోటోకాల్‌ను తప్పక పాటించాలి

**పంద్రాగస్టు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి**

**విద్యుత్, త్రాగునీరు, ఇతర సదుపాయాలు సమకూర్చాలి**

**అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి**

**అధికారులకు దిశానిర్దేశం చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్**

**హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

రవాణా, ఆర్ అండ్ బి శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ పంద్రాగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం గోల్కొండ కోటలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగే ప్రాంతాన్ని గురువారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించి, ఏర్పాట్లపై దిశానిర్దేశర చేశారు. వర్షాకాలం నేపథ్యంలో కార్యక్రమంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా వాటర్‌ప్రూఫ్ షామియానాలు, వాటర్‌ప్రూఫ్ జనరేటర్, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు, బారికేడింగ్, గ్యాలరీలు, వచ్చే అతిథులు, విద్యార్థులు, ప్రజల సీటింగ్ సామర్థ్యం, సౌండ్ సిస్టమ్ తదితర ఏర్పాట్లను ఉన్నతస్థాయి అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణలో ఎక్కడా ప్రోటోకాల్‌కు ఇబ్బంది కలగకుండా అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా స్టేజీ ఏర్పాటుతో పాటు సుందరీకరణ పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నందున ..మిగతా 2లో



### ఆహార పదార్థాల

## ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే

**పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు**

**మీతో కాకపోతే మేమే ఆ పని చేస్తాం..**

**కేంద్రానికి సుప్రీం కోర్టు చురకలు**

2

# ఈసీఐ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

**అప్రమత్తంగా ఉండాలన్న సిఇవో**

**హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలను సైబర్ మోసగాళ్లు పంపిస్తున్నారని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఓటర్ వివరాలు సరిపోలడం లేదంటూ ఫేక్ మెసేజ్‌లు వస్తున్నాయని.. ..మిగతా 2లో

# ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే

**న్యూఢిల్లీ, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది. 'మీరు చేయలేకపోతే మేమే చేస్తాం' అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఈ÷ూంఎ) వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధిక చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వుల గురించి అవగాహన కలిగించేందుకు ప్యాకెట్‌ల ముందు భాగంలో స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని పిటిషనర్



తరఫు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో ఆహార పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు. హార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది.

అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది. అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# రాయదుర్గం భూ వేలాన్ని వెంటనే ఆపాలి

మొదటి పేజీ తరువాయి...

చేస్తుండటం సిగ్గుచేటని మాజీ మంత్రి మండిపడ్డారు. రాయదుర్గ్ పన్మక్త గ్రామంలోని సర్వే నం.83/1లో 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని ఆగస్టు 17, 21 తేదీల్లో వేలం వేయడానికి సిద్ధం కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2020లో ఇదే భూములపై రక్షణ కోరుతూ రేవంత్ కోర్టు మెట్లు ఎక్కారని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా అని ప్రశ్నించారు. హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం.. వాటినే వేలం వేసి అమ్మేందుకు ఎందుకు తొందరపడుతోందని నిలదీశారు. ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలు సుమారు ఎకరాకు 237 కోట్ల చొప్పున వేలం వేస్తే, ఎస్‌బీఐ కోర్టుకు ఎక్కిందని... ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని వెల్లడించారు. అయినా, అదే సర్వే నంబర్‌లో మరో 10.63 ఎకరాలను వేలం వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని.. న్యాయ వ్యవస్థ అంటే గౌరవం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమిపై అనేక వివాదాలు ఉన్నాయని.. భూమి ఎవరిదో తేల్చకుండా వేలం వేయడం ఎందుకన్నారు. భూమి ఎవరిదో తేల్చలేని ప్రభుత్వం.. భూమిని అమ్మడానికి మాత్రం ఎందుకు తొందరపడుతోందని అడిగారు. రూ.2,000 కోట్ల విలువైన



హెరిటేజ్ భూములను అమ్మే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి హెూవరు ఇచ్చారంటూ మండిపడ్డారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా ప్రభుత్వ భూములను తెలంగాణ జాతి సంపదగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని..' ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము' అన్న హామీ ఏమైందని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ భూములను అమ్మబోమని చెప్పిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలకు విలువ లేదా

అని అన్నారు. భూముల వేలంపై రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా ఆస్తిని పరిరక్షించడం, కొత్తగా ఆస్తి సృష్టించకుండా చూడాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందని హరీశ్ గుర్తుచేశారు. అలాంటి పరిస్థితుల్లో వివాదాస్పద భూమిని వేలం వేసి కొత్త హక్కులు సృష్టించడం ఏ విధమైన పరిపాలనా బాధ్యత అని ప్రశ్నించారు. ఆగస్టు 17, 21 తేదీల్లో జరగనున్న వేలాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వే నం.83కు సంబంధించిన హెరిటేజ్, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ రికార్డులన్నింటినీ బయటకు తీసి సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిగ్గు తేల్చాలన్నారు. హక్కులు, వివాదాలు తేలకముందే ఈ భూములను కొనుగోలు చేస్తే.. భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్ తరాలకు అందించాల్సిన విలువైన హెరిటేజ్ భూములను అమ్మాలని చూడటం దారుణమని మాజీ మంత్రి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిలా కాకుండా.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని హితవుపలికారు. అనుముల బ్రదర్స్ ప్రయోజనాల కోసం కాదని.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ముఖ్యమంత్రిగా ఉండాలని... లేదంటే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.

# ఇంటింటికీ వెల్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు




అమ్మారు. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్-1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం'అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని

చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ కోసం నిబంధనలు పక్కనపెట్టి మరీ గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామని, అలాగే క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలని కోరారు. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా తాను అందరి సహకారంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు. సర్ పేరుతో ఓట్లు తొలగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లో గెలిచామని, ఇక తెలంగాణనే టార్గెట్ అని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్కడ మమతా బెనర్జీ వదిలేశారేమో కానీ, ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు వదిలిపెట్టరని హెచ్చరించారు. 'గల్లీ గల్లీ తిరగండి, ఇంటింటికీ వెళ్లండి.. ప్రతీ ఒక్కరి ఓటును చెక్ చేయండి' అంటూ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిలాగా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రోటోకాల్‌ను తప్పక పాటించాలి

మొదటి పేజీ తరువాయి...

ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి వాహనంలో పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు. హార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది. అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది. అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

### మళ్లీ మొదటికొచ్చిన

# ఓటుకు నోటు కేసు

**ఫస్ట్ నుంచి వినాల్సిందే**

**మళ్లీ మొదటికి వచ్చిన ఓటుకు నోటు వ్యవహారం**

**తుది విచారణ సమయంలోనే పదవీ విరమణ పొందిన జడ్జీలు**

**'పార్ట్‌హెడ్ మ్యాటర్'గా సీజేఐ ధర్మాసనం ముందు విచారణకు వచ్చిన పిటిషన్లు**

**హైదరాబాద్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు మళ్లీ మొదటికొచ్చింది. గతంలో ఈ కేసుపై విచారణ జరిపిన జడ్జీలు పదవీ విరమణ పొందటంతో కేసు మళ్లీ మొదటి నుంచి వినాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈరోజు 'పార్ట్‌హెడ్ మ్యాటర్'గా సీజేఐ ధర్మాసనం ముందు ఓటుకు నోటు పిటిషన్లు విచారణకు వచ్చాయి. అయితే కేసు విచారణ జరుపుతున్న న్యాయమూర్తులు పదవీ విరమణ పొందడంతో కేసు విచారణ మళ్లీ మొదలు పెట్టాల్సిందేనని సీజేఐ స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవహారానికి సంబంధించిన అంశాన్ని ఏసీబీతో విచారణ చేయించడంపై సుప్రీంకోర్టులో రేవంత్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య పిటిషన్లు దాఖలు చేశారు. ఇదే కేసులో బీఆర్ఎస్ నేతలు సైతం ఇంప్లీడ్ అయ్యారు. పార్ట్‌హెడ్ అని సీజేఐ ధర్మాసనం దృష్టికి బీఆర్ఎస్ నేతల తరఫు న్యాయవాది తీసుకొచ్చారు. కొత్త కేసుగానే విచారణ చేపడతామని సీజేఐ తేల్చి చెప్పారు. ఇందుకు తగిన తేదీ, సమయం కేటాయించనున్నట్లు సీజేఐ ప్రకటించారు. తదుపరి విచారణను వాయిదా వేశారు.





## ఇందిరమ్మ ఇళ్ల టవర్స్

# శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరలు, సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు పాలనా సేవలు ఇబ్బంది లేకుండా మూడు భాగాలుగా విభజించామని చెప్పారు. సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఎలాంటి ఒడుదొడుకులు ఎదురైనా ఎదుర్కొంటానని, ప్రజలు అండగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## ఢిల్లీ పేలుళ్ల వెనుక

# అల్‌ఖైదా అనుబంధ సంస్థ

మొదటి పేజీ తరువాయి...

నేపథ్యంలో ఈ అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆల్‌ఖైదా ప్రాంతీయ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఉగ్రవాద సంస్థగా నివేదిక పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల నుంచి మద్దతు, ఆశ్రయం లభిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి నివేదికలో ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో పలు ప్రాంతాల్లో అల్‌ఖైదా నెట్‌వర్క్ మరోసారి బలపడుతున్నదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భారత్ సహా ఆయా దేశాల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు అల్‌ఖైదా ముప్పుగా మారే అవకాశం ఉందని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. 2025 నవంబర్‌లో ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన కుట్ర, ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి నివేదికలోని అంశాలు కీలకంగా మారాయి. అల్‌ఖైదా తన కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రాంతీయ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల మద్దతుతో పలు ప్రాంతాల్లో సురక్షిత స్థావరాలు లభిస్తున్నాయనే ఆరోపణలు కూడా ఈ నివేదికతో మరోసారి చర్చకు వచ్చాయి. ఉగ్రవాద సంస్థల కదలికలను నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఢిల్లీ పేలుళ్ల కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే కొద్దీ ఈ అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు

# పాక్ అండ

మొదటి పేజీ తరువాయి...

చేశారు. లష్కర్ ఎ తైబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు తాను సేవకుడిని ఆయన ప్రకటించారు. హాఫీజ్ సయీద్ వెంట పాకిస్థాన్‌తోపాటు తాము ఉన్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. పాకిస్థాన్ వైపు కనీసం కన్నెత్తి చూస్తే భారత్‌ను అల్లా నాశనం చేస్తారని హెచ్చరించారు. ఆ దేశంలో పక్షుల కిలకిలారావాలు వినపడవని అన్నారు. దేవాలయాల్లో గుడి గంటలు కూడా మోగవని తీవ్ర స్వరంతో పాక్ మాజీ మంత్రి పేర్కొన్నారు. భారత్‌లో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఏం జరగదని ఆయన అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు తన ఫోన్‌లో హాఫీజ్ సయీద్ ఫోన్ నెంబర్‌ను అధికారులు గుర్తించారని చెప్పారు. దీంతో ఆ దేశం నుంచి తనను బహిష్కరించారని ఈ సందర్భంగా పాక్ మాజీ మంత్రి షేక్ రషీద్ అహ్మద్ గుర్తు చేసుకున్నారు. బహిరంగ సభలో షేక్ రషీద్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియో వైరల్ అవుతోంది. లష్కర్ ఎ తైబా సీనియర్ కమాండర్, పాకిస్థాన్ మార్కజీ ముస్లిం లీగ్ అధ్యక్షుడు ఖాలీద్ మసూద్ సంధుతోపాటు ఆ సంస్థ కేంద్ర సలహా కమిటీ సభ్యుడు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్ సమక్షంలో పాక్ మాజీ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు షేక్ రషీద్ అహ్మద్ ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. 2020 నుంచి 2022 వరకు ఇమ్రాన్ క్యాబినెట్‌లో దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రిగా పని చేశారు. అవామీ ముస్లిం లీగ్‌ను షేక్ రషీద్ స్థాపించారు.




## ఇసిఐ పేరుతో

# ఫేక్ మెసేజ్‌లు

మొదటి పేజీ తరువాయి...

వీటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దరఖాస్తు తిరస్కరణ పేరుతో రూ.5లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వాట్సాప్ లింక్ ద్వారా దరఖాస్తు నింపాలని కోరుతున్నారని తెలిపారు. బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లను సైబర్ నేరగాళ్లు అడుగుతున్నారని సీఈవో తెలిపారు. ఇలాంటి మెసేజ్‌లు ఇఅఎ, తెలంగాణ అఇక్ష కార్యాలయం నుంచి రావని స్పష్టం చేశారు. ఫేక్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించొద్దని సూచించారు. మోసపూరిత సందేశాలు వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి: వై శ్రీధర్

## శివరాంపల్లి నుంచి ప్రజాభవన్ వరకు బీజేపీ తిరంగా యాత్ర..









**రాజేంద్రనగర్,ఆగస్టు13(ప్రభాత ఉదయం)**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు తిరంగా యాత్ర నిర్వహించారు.బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్,డివిజన్ తిరంగా యాత్ర కన్వీనర్ సదాల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శివరాంపల్లి పిల్లర్ నంబర్ 294 చౌరస్తా నుంచి ప్రజాభవన్ వరకు ర్యాలీ కొనసాగింది.అలాగే సుషీ మందిర్ పాఠశాల,గాయత్రి కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో తిరంగా యాత్రలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.జాతీయ జెండాలతో ర్యాలీగా ముందుకు సాగుతూ స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లో చాటిచెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోల్కొండ ఇన్‌చార్జి వై.శ్రీధర్ హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్,రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి స్వర్ణలత రెడ్డి,కోరని సదానంద్, హరికిషన్,సోల్కర్ రెడ్డి,బాబురావు,పి.వాసు, బాలకృష్ణ,నర్సింగరావు,రాహుల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,పి.రవీందర్,పవన్,పి.సురేందర్,సరిత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పద్మావతి,యాత్ర కో-కన్వీనర్ విజయ్ యాదవ్, సదాల శ్రీనివాస్ రెడ్డి,యాదయ్య,సుధాకర్ రెడ్డి,తిరుమలేష్, గణేష్,నారోతం రెడ్డి,రమాకాంత్, మురళి,మహేష్ ముదిరాజ్, రాజారెడ్డి,పి.నరేందర్,భూపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



### అత్తాపూర్‌లో ఘనంగా

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**రాజేంద్రనగర్,ఆగస్టు13(ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు.హైదర్‌గూడలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ జనప్రియ చౌరస్తా మీదుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు కొనసాగి అక్కడ ముగిసింది.ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మొంద్రా కొమురయ్య ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు.భారతదేశ విద్యార్థులు,యువత,ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా ర్యాలీ ముఖ్యఉద్దేశమని వారు తెలిపారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తిని,ఆయన ఆశయాలను స్మరించుకుంటూ ర్యాలీని ప్రారంభించామని తెలిపారు.దేశ సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేస్తూ ఆయన విగ్రహం వద్దకు చేరుకున్నామని పేర్కొన్నారు.ర్యాలీ పొడవునా యువత,ప్రజలు చేసిన దేశభక్తి నినాదాలతో అత్తాపూర్ ప్రాంతం మార్మోగింది.భారతదేశ భవిష్యత్తు అయిన యువతలో ఇలాంటి కార్యక్రమాలు జాతీయ స్ఫూర్తిని నింపుతాయని నాయకులు అన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాడం సుధాకర్,జిల్లా పార్టీ కార్యదర్శి విజయకుమార్,కిరణ్‌చారి, సిద్దేశ్వర్, జయానంద్‌రెడ్డి,కృష్ణరాజు,పైల్వాన్,శశికాంత్ శర్మ,వెంకట్‌రెడ్డి,శివరాజ్‌గౌడ్, అమర్‌రెడ్డి, లక్ష్మీ కాంత్‌రెడ్డి, రాము,భరత్,శ్రీకాంత్,అనురాధ,ఉమా,కొంగల ప్రసాద్,బంటు రమేష్, గుర్ప్రీస్ సింగ్, సుధాకర్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,శ్రీధర్‌రెడ్డి,అఖిల్,రాకేష్,కార్తీక్,శేఖర్‌శెట్టి,బిట్కూరి సతీష్, సుల్గే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ట్యూబ్‌లైట్ రిపేర్ చేస్తుండగా

# విద్యుత్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి

**బుద్వేల్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**



విద్యుత్ షాక్ కు గురై మరణించిన సయ్యద్ ఖరీముల్ల హుస్సేనీ

ఇంట్లో ట్యూబ్ లైట్ రిపేర్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ప్రమాదంలో తండ్రిని కాపాడబోయిన కుమారుని కి కూడా గాయాలయ్యాయి. మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం మద్యాహ్నం 2:20 నిమిషాలకు జరిగిన ఈ సం ఘటన వివరాలు ఈ విదంగా ఉన్నాయి. బండ్లగూడ అలీనగర్ ప్యాలెస్ వ్యూ కాలనీ లో గల డీసెంట్ రెసిడెన్సీ లో నివాసం ఉండే సయ్యద్ ఖరీముల్లా హుస్సేనీ (56) ఇంట్లో ట్యూబ్ లైట్ పాడవ్వగా గురువారం మద్యాహ్నం దానిని రిపేర్ చేస్తున్నాడు. ఆ సమయంలో విద్యుత్ షాక్ తగిలి సయ్యద్ ఖరీముల్లా అక్కడిక్కడే మృతి చెందాడు. ఆయన కుమారుడు సయ్యద్ షఫీ హుల్లా హుస్సేనీ (30) కి గాయాలైనాయి. సమాచారం అందుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆటో డ్రైవర్ అదృశ్యం

**బుద్వేల్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**



సయ్యద్ బిలాల్

ఆటో నడుపుకునే వట్టెపల్లి మహ్మదీయ కాలనీ కి చెందిన సయ్యద్ బిలాల్ (29) ఈ నెల 10వ తేదీ రాత్రి నుంచి కనిపించకుండాపోయాడు. వివరాలు మైలార్దేవుపల్లి ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి వెల్లడించారు. వట్టెపల్లి మహ్మదీయ కాలనీ కి చెందిన సయ్యద్ ఖలీమ్ కుమారుడు సయ్యద్ బిలాల్ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. ప్రతి రోజు ఉదయం ఆటో తో వెళ్లే బిలాల్ రాత్రి 10 గంటలకు తిరిగి ఇంటికి వస్తాడు. ఈ నెల 10వ తేదీన ఉదయం 9 గంటలకు ఆటో నడపడానికి ఇంట్లో నుంచి వెళ్లిన సయ్యద్ బిలాల్ తిరిగి ఇంటికి రాలేదు. ఆయన కోసం ఎంత వెదికిన ఫలితం లేకపోవడంతో తండ్రి సయ్యద్ ఖలీమ్ బుధవారం మైలార్దేవుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బ్లాక్ కలర్ టీ షర్ట్, బ్లాక్ కలర్ నైట్ పాయింట్ ధరించి వెళ్లిన తమ కుమారుడు బిలాల్ కనిపిం చడం లేదంటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐఐ పి విశ్వనాథెడ్డి ఇన్స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్ నేతృత్వంలో దర్యాప్తు చేస్తున్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి: గుఱ్ఱంపల్లి శామల్ రాజ్

## రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి బహుజన ముక్తి పార్టీ నాయకుడి వినతి..

**రాజేంద్రనగర్,ఆగస్టు13(ప్రభాత ఉదయం)**

జి హెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే గుఱ్ఱంపల్లి శామల్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి ప్రజల సాధారణ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గుఱ్ఱంపల్లి శామల్ రాజ్ మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో దళితబంధు పథకం,డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అనర్హులకు ప్రయోజనం చేకూరిందనే ఆరోపణలు ఉన్నాయని,ఇకపై అర్హత ఆధారంగా పథకాలు అందేలా పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు.చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వపరంగా రావాల్సిన ప్రయోజనాలు,జీవోలను అమలు చేయడంతో పాటు వారి వేతనాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికేతరుల జోక్యం లేకుండా కార్మికులకు న్యాయం జరిగేలా అధికారుల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.బతుకుతెరువు కోసం ఇతర జిల్లాల నుంచి వలస వచ్చిన కూలీలు,ప్రైవేటు ఉద్యోగులు పెరుగుతున్న ఇళ్ల అద్దెలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వారిని ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు.అభివృద్ధి పనుల్లో వాస్తవానికి మించిన అంచనాలు రూపొందించి ప్రజాధనం దుర్వినియోగం లేదా అక్రమాలు జరుగుతున్నాయా అనే అంశంపై పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# హర్ ఘర్ తిరంగ ర్యాలీని విజయవంతం చేయాలి

## బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నపురెడ్డి స్వర్ణలత భీమార్జున్ రెడ్డి

**బుద్వేల్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**



ఈ నెల 14 న నగరంలోని ట్యాంక్ బండ్ పై బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగ ర్యాలీ ని విజయవంతం చేయాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నపురెడ్డి స్వర్ణలత భీమార్జున్ రెడ్డి పిలుపు నిచ్చారు. మధ్యానం 2 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమయ్యే హర్ ఘర్ తిరంగ ర్యాలీ స్వామి వివేకానంద విగ్రహం వరకు కొనసాగుతుందన్నారు. దేశంలో ఐక్యత ను చాటడానికి, ప్రజలలో దేశభక్తిని పెంపొందించడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని అన్నపురెడ్డి స్వర్ణలత భీమార్జున్ రెడ్డి కోరారు.



శిక్షణ లో పాల్గొన్న మహిళలు

# చిరుధాన్యాలతో నవీన వంటలు ఎలా తయారు చేయవచ్చో శిక్షణ

**బుద్వేల్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) న్యూట్రి హబ్ లో గురువారం ఎల్బీ నగర్ శ్రీ శంకర్ కాలనీ కి చెందిన 30 మంది మహిళలకు చిరుధాన్యాలతో తయారు చేసే నవీన వంటలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూట్రీ హబ్ సీఈఓ డాక్టర్ జె స్టాన్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు అరిక కొబ్బరి అన్నం, రాగి రొట్టెలు, కొర్ర ఉస్మానియా బిస్కట్లు, జొన్న క్యారెట్ కేక్, జొన్న చిరోటి, రాగి టీతింగ్ స్టిక్స్, మల్టీ మిల్లెట్ లడ్డు, కొర్ర తీపి పొంగలి తదితర వంటకాల తయారీని ప్రదర్శించారు. అనం తరం న్యూటీహబ్ చిరుధాన్యాల ప్రాసెసింగ్ ప్లాంట్ ను విలువ పెంపు సదుపాయాలను సందర్శించారు. చిరుధాన్యాల ఆధారిత ఉత్పత్తుల తయారీ, విలువ పెంపు, ప్రాసెసింగ్ పై అవగాహన కల్పించడం ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుని తమ వ్యాపారాలను మరింత అభివద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ శ్రీనివాస్, డాక్టర్ వి రవి కుమార్, శ్రీను ముప్పరాజు, కె విజయలక్ష్మీ, వైష్ణవి, రాజ్ కుమార్, ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.




సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నాయకులు

# ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**బుద్వేల్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలని ప్రభుత్వ ఉ పాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎస్ నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి టి సుధాకర్ లు అన్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. పీఆర్సీ ని వెంటనే 51శాతం ఫిట్మెంట్ ప్రకటించాలన్నారు. సుధీర్ఘ కాలం నుంచి ఖాళీగా ఉన్న పర్యవేక్షణ పోస్టులు డిప్యూటీ ఈఓ, ఎంఈఓ పోస్టులను అర్హత గల ప్రభుత్వ ఉ పాధ్యాయుల చేత భర్తీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన విధ్యను అందించే విదంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీటీఏ జిల్లా బాధ్యులు యాదిలాల్, శ్రీనివాస్, క్రిష్ణయ్య, నారాయణ, సుజాత, మధులత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అగ్రిసెట్ దరఖాస్తు దాఖలు గడువు ఆగస్టు 31వరకు పొడిగింపు

**బుద్వేల్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్ 2026కు దరఖాస్తులు చేసుకునే గడువు పొడిగించినట్లు వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హతలు గల అభ్యర్థులు ఆగస్టు 31వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు దాఖలు చేసుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ డిప్లొమా, వ్యవసాయ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు పూర్తి చేసుకుని బీఎస్సీ (హనర్స్) అగ్రికల్చర్, బీటెక్ (అగ్రి ఇంజనీరింగ్) కోర్సులలో ప్రవేశం పొందాలని కోరుకునే వారు ఈ అగ్రిసెట్, ఇం జనీరింగ్ సెట్ - 2026 రాయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. పూర్తి వివరాలకు http :// pjtau.edu .in లో చూడవచ్చని ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.

# తీసుకున్న డబ్బును ఇవ్వనందుకు 21 రోజుల బాబును తీసుకువెళుతుండగా బాబును తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**బుద్వేల్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

తమ వద్ద తీసుకున్న రూ.30వేలు ఇవ్వకుండ ఇంటిని ఖాళీ చేసి రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ కు మకాం మార్చిన ఓ కుటుంబానికి చెందిన 21 రోజుల బాబు ను డబ్బు ఇవ్వకుంటే తీసుకువెళతానని భయపెట్టిన ఓ జంట ను ఆ బాబు ను తిరిగి రాజేంద్రనగర్ పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ వెంకటేశ్ కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి... ఉస్మానియా విశ్వవిద్యాలయం ను ఆనుకుని ఉండే మాణికేశ్వరీ నగర్ కు చెందిన చెందిన మిట్టు, మంజుల ల వద్ద అదే ప్రాంతంలో ఉండే ఓ కుటుంబం అప్పు గా రూ.30వేలు తీసుకున్నారు. ఆ మొత్తాన్ని తిరిగి ఇవ్వకుండ ఆ కుటుంబం తమ మకాన్ని రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ కు మార్చారు. అది తెలుసుకున్న మిట్టు, మంజుల లు బుధవారం హనుమాన్నగర్ కు కొంతమంది తో చేరుకుని తమకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని అడిగారు. వారు డబ్బులు లేవని చెప్పడంతో వారి 21 రోజుల బాబు ను ఎత్తుకుని రోడ్డు వరకు వెళ్లారు. డబ్బులు ఇస్తేనే బాబును ఇస్తామని అనడంతో బాధితులు 100 కు డయల్ చేశారు. రాజేం ద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి బాబు ను తల్లిదండ్రులకు ఇప్పించి మిట్టు, మంజుల లను అక్కడినుంచి పంపించి వేశారు.

# రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం: ఎస్ ఈ శ్రీరామ్మోహన్

**శంషాబాద్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

రైతులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం సరఫరాలో అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించటానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్ అన్నారు. గురువారం శంషాబాద్ మండలంలోని విద్యుత్ షాపూర్ సెక్షన్ పరిధిలో ప్రజా బాటలో కార్యక్రమంలో భాగంగా ఏడిఈ రమేష్, సెక్షన్ ఏఈ సురేష్ రెడ్డి లత కలిసి రైతులతో ముఖాముఖి చర్చలో పాల్గొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాచారం గ్రామ వ్యవసాయ వినియోగదారులు , రైతులతో విద్యుత్ సరఫరా సమస్యలపై మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాచారం గ్రామంలోని వ్యవసాయ వినియోగదారులు వ్యవసాయ పొలాల్లో ఉన్న తక్కువ ఎత్తులో ఉన్న ఎల్ టి విద్యుత్ లైన్ల సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యలు



కాచారం గ్రామంలో విద్యుత్ ఎస్ ఈ శ్రీరామ్మోహన్ ను సన్మానిస్తున్న రైతులు ...



నూతనంగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

విన్న ఎస్ ఈ శ్రీరామ్మోహన్ సానుకూలంగా స్పందించి వెంటనే ఏ డి ఈ రమేష్, ఏఈ సురేష్ రెడ్డి లకు ఈ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఎస్ ఈ శ్రీరామ్మోహన్ సూచనల మేరకు, సమస్యను వెంటనే పరిష్కరించేందుకు 6 ఇంటర్మీడియట్ పోల్స్ ఏర్పాటు చేసి ఎల్ టి లైన్లను తగిన ఎత్తుకు సరి చేశారు. దీంతో వ్యవసాయ పొలాల్లో విద్యుత్ లైన్ల భద్రతతో పాటు విద్యుత్ సరఫరా విశ్వసనీయత మెరుగుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# చేతబడి తిరగబడితే.. ఫామ్‌హౌస్ నుంచి మళ్లీ బయటకు రాలేరు: సీఎం రేవంత్ ఫైర్

### కూకట్ పల్లి లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

### కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు , స్థానిక ఎమ్మెల్యే,అధికారులు

**కూకట్‌పల్లి, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**




కూకట్‌పల్లి నియోజకవర్గంలో పేదల కోసం నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం రెడ్డి భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమానికి అతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికారులు లు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రాష్ట్రానికి కరువు రావాలని, చివరికి చేతబడి పూజలు చేశారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.చేతబడి చేస్తే అది తిరగబడి మళ్లీ ఫామ్‌హౌస్ నుంచి బయటకు రాకుండా అష్టదిగ్బంధం చేస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు కుట్ర రాజకీయాలకు దిగుతున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక రోజుకు 18 గంటలు కష్టపడుతూ, గత ప్రభుత్వం మిగిల్చిన అప్పులు కడుతున్నామని చెప్పారు. సీఎం రేవంత్, గతంలో దొడ్డు బియ్యం ఇస్తే బర్రెలకు దానాగా వేసేవారని, కానీ తాము అధికారంలోకి రాగానే సన్నబియ్యం అందించి పేదల కడుపు నింపుతున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూపాయలకే సిలిండర్, మరియు మహిళా సంఘాలకు 65 వేల కోట్ల రుణాలు అందించామని సీఎం గుర్తుచేశారు.రాష్ట్రంలో విధ్వంసకర రాజకీయాలను పక్కనపెట్టి తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తోందని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఎక్కడ ఉన్నాయో చెప్పాలని సవాల్ విసిరారు . ఇప్పుడు తాము క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్లు, పేదల కోసం అద్భుతమైన ఎల్ఐజీ టవర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆయన అభినందించారు. రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చే వరకు నిద్రపోబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మీ భూమి మీకు ఇప్పిస్తానని సీఎం హామీ ఇచ్చారు.సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూసే విపక్షాలకు ప్రజలే తగిన సమయాల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

### ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జగద్గిరిగుట్ట సీఐ సురేష్‌ను మర్యాద పూర్వకంగా ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్

**కూకట్‌పల్లి, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని స్థానిక శాసనసభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ సురేష్లను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు, మిత్రబృందంతో కలిసి కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, సీఐ సురేష్‌లను కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను



అందజేశారు. ఈ సందర్భంగా గ్లాస్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు, వ్యాపారులు, యూనియన్ సభ్యుల సంక్షేమం కోసం అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలను నాయకులు వివరించారు. యూనియన్‌కు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా సభ్యులకు అవసరమైన సేవలు, సమావేశాలు, సమస్యల పరిష్కారానికి వేదికగా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, యూనియన్ సభ్యులు, కార్మికులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, యూనియన్ నాయకులు జిల్లా వెంకటేష్, కిషన్, వినయ్, అర్షద్, రషీద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలి

### గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి యం. హృదయ రాజు

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు13(ప్రభాత ఉదయం)**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలి (కో-ఎడ్యుకేషన్) ను జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి యం. హృదయ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థులకు పరిశోచనలు చేశారు. లి క్రమశిక్షణ, సమయపాలన: విద్యార్థులందరూ కళాశాలలో అత్యంత క్రమశిక్షణతో ఉండాలని, ప్రతిరోజూ ఉదయం 9:30 గంటలకల్లా ప్రార్థనకు హాజరుకావాలని సూచించారు. గద్వాల్ పట్టణంలో ఉండే విద్యార్థులు కూడా సమయపాలన పాటించాలన్నారు.

మొబైల్ వాడకంపై నిబంధనలు: విద్యార్థులు సెల్‌ఫోన్, టీవీల వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. కళాశాలకు మొబైల్స్ తీసుకురాకూడదని, ఇతర గ్రామాల నుండి వచ్చే విద్యార్థులు అనివార్య కారణాల వల్ల తెచ్చినా కళాశాల సమయంలో ఖచ్చితంగా స్విచ్ ఆఫ్ చేసి ఉంచాలని ఆదేశించారు.

పరిశుభ్రత -- చదువు: కళాశాల పరిసరాలను, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలను ఎక్కడ పడితే అక్కడ పారవేయడం వల్ల రోగాలు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. అధ్యాపకులు



బోధించే పాఠాలను శ్రద్ధగా విని, ప్రతి అధ్యాయం పూర్తయిన వెంటనే ప్రశ్నలు-జవాబులు పూర్తిస్థాయిలో నేర్చుకోవాలని చెప్పారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహం: ఉన్నత ఆశయాలు ఉ ండి, ఆర్థిక లేదా ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, ఇందుకు అధ్యాపకులను లేదా నేరుగా తన్ను గానీ సంప్రదించవచ్చని హామీ ఇచ్చారు.అధ్యాపకుల సమావేశం:

అనంతరం కళాశాల అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం




నిర్వహించారు. బోధనా డైరీలు , మార్కుల రిజిస్టర్లను తనిఖీ చేశారు. నిర్ణీత సమయంలోగా పాఠ్యాంశాలను పూర్తి చేయాలని, పరీక్షలు పూర్తయిన వెంటనే మూల్యాంకనం చేసి మార్కులను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు.అధ్యాపకులు, సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు శ్రీ వీరన్న , అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



హనుమాన్ నగర్ శ్మశాన వాటిక

# హనుమాన్ నగర్ శ్మశాన వాటిక ను కాపాడాలి

**బుద్వేల్, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ డివిజన్ హనుమాన్ నగర్ లో ఉన్న శ్మశాన వాటిక ను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. హనుమాన్ నగర్ లో సుమారు 35 సంవత్సరాలుగా ప్రజలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. సమీపంలో ఖాళీ స్థలాలు ఉండటంతో అక్కడ స్థానికులు ఎవరైన మరణిస్తే సమాధి చేస్తున్నారు. ప్రస్తుతం అది శ్మశానవాటిక గా మారింది. అయితే కొందరు ఆ స్థలాలు మావి అని చెబుతు రాత్రి వేళలలో శ్మశానవాటిక లో ఉన్న సమాధులను కూల్చివేసు బిన్నారని స్థానికులు వాపోతున్నారు. హిమాయత్ సాగర్ కు వెళ్లే మార్గంలో హనుమాన్ నగర్ ప్రాంతం ఉండటంతో ఇక్కడ భూముల విలువలు ఆకాశానంటుతున్నాయన్నారు. అది చూసిన కొందరు ఈ స్థలం కూడా మాదేనని అంటున్నారని వాపోతున్నారు. హనుమాన్ నగర్ లో శ్మశాన వాటిక చుట్టురా ప్రహరీ గోడ నిర్మించాలని, బోరు వేసి మోటారు బిగించాలని, పురుషులకు, స్త్రీలకు వేర్వేరుగా మరుగుదొడ్లు. స్నానపు గదులను నిర్మించాలన్నారు. బర్నింగ్ ప్లాట్ ఫామ్ ను కూడా నిర్మించి ఇవ్వాలని హనుమాన్ నగర్ వాసులు కోరుతున్నారు.



# పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### గౌతమ్ నగర్‌లో 8 గృహాలకు నేరుగా మంచినీటి సరఫరా

### సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**కూకట్ పల్లి, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో స్థానికుల మంచినీటి సమస్యకు పరిష్కారం లభించింది. గతంలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థకు సంబంధించిన సమస్యను స్థానిక గృహ యజమానులు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయించి మురుగునీటి పారుదల పనులను పూర్తి చేయించారు. మురుగునీటి పనులు జరుగుతున్న సమయంలో అదే వీధిలోని సుమారు 8 గృహాలకు నేరుగా మంచినీటి పైప్‌లైన్ సౌకర్యం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తమ ఇళ్లకు నేరుగా మంచినీటి సరఫరా కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పండాల సతీష్ గౌడ్ వెంటనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో జలమండలి అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. వారి చొరవతో తాజాగా నాలుగు నూతన మంచినీటి పైపులు ఏర్పాటు చేయడంతో ఆ వీధిలోని ఎనిమిది గృహాలకు నేరుగా మంచినీటి సరఫరా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా గురువారం పండాల సతీష్ గౌడ్ స్థానిక గృహ యజమానులతో కలిసి పనులను క్షేత్రస్థాయి లో పరిశీలించారు. పైప్‌లైన్ పనుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. “పదవిలో ఉన్నా.. లేకున్నా సమస్యల పరిష్కారానికి ముందుంటున్నారు.” ఈ సందర్భంగా స్థానిక గృహ యజమానులు మాట్లాడుతూ.. “పదవిలో ఉన్నా, లేకున్నా ప్రజల సమస్యలను పట్టించుకుంటూ, పిలిచిన వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న పండాల సతీష్ గౌడ్‌కు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మురుగునీటి పారుదలతో పాటు మంచినీటి సమస్యను కూడా పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గృహ యజమానులు, జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డినగర్ బస్తి సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే సమక్షంలో చంద్రారెడ్డి సీఎంసి కమీషనర్‌కు వినతి

**కూకట్ పల్లి, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి జోన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డినగర్ లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ పాపిరెడ్డినగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సమక్షంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన కు వినతిపత్రాన్ని అందిస్తూ విజ్ఞప్తి చేసారు. అందులో ప్రధానంగా బస్తి లోని రోడ్ నే.01..బ్లాక్. బి లో రోడ్ నెం.05..బ్లాక్.. సి లి మంచినీటి సమస్య, రోడ్ నెం.01,02 లలో నూతన రోడ్డు వేయాలని, రోడ్ నెం.8.ఎ, 11.జ. ప్రజ్ఞ హై స్కూల్ వద్ద. నిత్యం రైన్ వాటర్ నిలిచిపోయి ఆ మార్గం అస్తవ్యస్తంగా తయారవ్వడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వివరించారు. అదే విధంగా బస్తి లో నిత్యం వీధి దీపాలు సక్రమంగా వేలాగిపోవడంతో రాత్రుళ్ళు ఇబ్బందికరంగా ఉందన్నారు. వెలగని వీధి దీపాలను తొలగించి కొత్తవి వేయడంతో పాటుగా మరికొన్ని కొత్త లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. పైన పేర్కొన్న సమస్యలు పరిశీలించి తక్షణమే పరిష్కరింప చేయాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీ చాముండేశ్వరి, డిజిఎం శ్రీనివాస్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నాయినేని చంద్రకాంత్ రావు, బస్తి నేతలు నరసింహులు ముదిరాజ్, ఏ.ప్రభాకర్, జిబి. కన్నారావు, మనం ఆంజనేయులు, తాటి కిరణ్, దాకూర్ తిరుపతిరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ కార్యాచరణ

**గత సీజన్‌లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి : అదనపు కలెక్టర్ చంద్ర రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**



ఖరీఫ్ 2026--27 సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పకడ్బందీగా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ చంద్ర రెడ్డి అధికారులను ఆదేశించారు.ఖరీఫ్ 2026--27 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి గురువారం నిర్వహించిన కార్యాచరణ ప్రణాళిక సమావేశంలో అదనపు కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, సంబంధిత సంస్థల ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోళ్లపై సమగ్రంగా సమీక్షించారు. గత కొనుగోలు సీజన్‌లో ఎదురైన సమస్యలు, ఇబ్బందులను పరిశీలించి, అవి ఈ సీజన్‌లో పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలకు సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో 33 ధాన్యం కొనుగోలు కేంద్రాలు పి పి ఎస్ ఏర్పాటు చేయడానికి డి ఆర్ డి ఓ, డి సి ఓ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు సమావేశంలో వెల్లడించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది, తూకం యంత్రాలు, గన్నీ బ్యాగులు, తాగునీరు, షెడ్లు, విద్యుత్ సౌకర్యం, ధాన్యం తరలింపు వంటి అన్ని అంశాలపై ముందుగానే కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే నిబంధనల ప్రకారం నాణ్యత పరిశీలన, తూకం, కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ధాన్యం నాణ్యత పరిశీలన, తూకం, రవాణా, మిల్లులకు తరలింపు తదితర ప్రతి దశలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు స్పష్టమైన సమాచారం అందించడంతో పాటు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులకు నిబంధనల ప్రకారం సకాలంలో సేవలు అందేలా చూడాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం రాక, కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.గత సీజన్‌లో ఎదురైన సమస్యలు, లోపాలు, జాప్యాలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, కొనుగోలు ప్రక్రియ ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి ప్రతి స్థాయిలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అదనపు కలెక్టర్ చంద్ర రెడ్డి స్పష్టం చేశారు.రైతులకు సకాలంలో, పారదర్శకంగా ధాన్యం కొనుగోలు సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారులు వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



## పట్టా భూములను 22.1(ఏ) నిషేధిత జాబితా నుంచి వెంటనే తొలగించాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు13(ప్రభాత ఉదయం)**

మల్దకల్ మండలం ఎద్దులగూడెం గ్రామ శివారులోని తమ పట్టా భూములను అధికారులు రికార్డుల్లో 22.1(ఏ) నిషేధిత జాబితాలో చేర్చడంపై రైతులు గురువారం గద్వాల ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎద్దుల గూడెం శివారులో సర్వే నంబర్లు 20, 28, 93, 94 లో తరతరాలుగా సాగు చేస్తున్న పట్టా భూములను రెవెన్యూ అధికారులు నిషేధిత జాబితాలో చేర్చారని, పాత రెవెన్యూ రికార్డులు, పట్టాదార్ పాస్ పుస్తకాలను పూర్తిస్థాయిలో పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని, సర్వే నంబర్లు 20, 28, 93, 94 లోని పట్టా భూములను తక్షణమే 22.1(ఏ) నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం అర్డీఓ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం అందజేశారు.



## పటాన్‌చెరు జర్నలిస్టుల ఐక్యతకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు

**త్వరలో పటాన్‌చెరులో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహిద్దాం: కే. విరహత్ అలీ**

**విరాహత్ ఆలిని మర్యాదపూర్వకంగా కలిసిన పటాన్ చెరు నూతన కార్యవర్గం**

**పటాన్ చెరు, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం) :**


టీయూడబ్ల్యూజే-ఐజేయూ పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే. విరహత్ అలీని గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని యూనియన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్ అధ్యక్షతన,పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే. విరహత్ అలీ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన జర్నలిస్టుల సమావేశం కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమై రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ప్రశంసించారు. సంఘం పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా కార్యవర్గం పనిచేసిందని కొనియాడారు.టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంఘానికి 75 ఏళ్ల ఘన చరిత్ర ఉందని పేర్కొన్న ఆయన, క్రమశిక్షణకు మారుపేరైన ఈ సంఘంలో ప్రతి జర్నలిస్టు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పదవి అనేది అధికారం కాదని, అది ఒక బాధ్యత మాత్రమేనని అన్నారు. అహంకారానికి దూరంగా ఉండి సేవాభావంతో పనిచేసినప్పుడే పదవికి గౌరవం లభిస్తుందని తెలిపారు.త్వరలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని పటాన్‌చెరులో భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందుకు స్థానిక కార్యవర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పటాన్‌చెరుకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ ప్రాంతం ప్రత్యేక అనుభూతి కలిగి ఉందని, ఆ ప్రాముఖ్యతను మరింత పెంచేలా నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు. సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు.యూనియన్ కోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తను నాయకత్వం గుర్తిస్తుందని, వారి సేవలను ఎల్లప్పుడూ గౌరవిస్తుందని విరహత్ అలీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్, రాష్ట్ర కమిటీ నాయకులు అబ్దుల్ బాసిత్, జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు శివకుమార్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు శేఖర్, పురుషోత్తం, శ్రీనివాస్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులతో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించిన మైలార్‌దేవ్‌పల్లి-2 డివిజన్ బి జె పి అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఆగస్టు13(ప్రభాత ఉదయం)**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా మైలార్‌దేవ్‌పల్లి-2 డివిజన్ పరిధిలోని కేటేదాన్‌లో నిర్వహించిన తిరంగా యాత్ర ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 500మంది చిన్నారులు జాతీయ పతాకాలతో పాల్గొని దేశభక్తిని చాటారు.చిన్నారుల చేతుల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు,భారత్ మాతాకీ జై,వందే మాతరం నినాదాలతో కేటేదాన్ ప్రాంతం మార్మోగింది.హర్ ఘర్ తిరంగా యాత్రకు డివిజన్ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ యాదవ్,కో-కన్వీనర్ గుడూరి అంజి ఆధ్వర్యం వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవికుమార్ హాజరై చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ...భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలని అన్నారు.నేటి యువత,విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయతా భావాలను మరింత బలపరచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.500మంది చిన్నారులు ఒకే త్రివర్ణ పతాకం కింద ఏకమవడం దేశ ఐక్యతకు,జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచిందన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చిన్నారులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల ప్రతినిధులు,బీజేపీ నాయకులు,కార్యకర్తలకు సురెడ్డి వినయ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.దేశం ముందు,జాతీయ జెండా ముందు మనమంతా ఒక్కటేనని అన్నారు.వందే మాతరం,జై హింద్,భారత్ మాతాకీ జై అంటూ కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ వెంకట్ రమణగుప్తా,బొమ్మ రాజు నరసింహ,సంతోష్ గౌడ్,రామరావు, చంద్రశేఖర్,వల్లూరి నిఖిల్,సతీష్ కుమార్,రాజేష్,రాహుల్,దినేష్,సాయి కుమార్,కొండల్,శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను భౌతికంగా ధృవీకరించిన సిఆర్పి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు13(ప్రభాత ఉదయం)**

జిల్లా విద్యాశాఖధికారి విజయలక్ష్మీ సూచనల మేరకు కేటిదొడ్డి మండలం సిఆర్పి యుగంధర్ గురువారం ముసల్ దొడ్డి ఎంపీపీఎస్, పాగుంట యూపీఎస్ పాఠశాలలను సందర్శించారు. తరగతి గదుల్లో విద్యార్థుల సంఖ్యను భౌతికంగా పరిశీలించి, హాజరు పట్టికలను తనిఖీ చేశారు. అనంతరం ప్రతి విద్యార్థి సమాచారాన్ని తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు ఎం.డి. నాయిూమా, రవి తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల డిస్ట్రిక్ట్ పానల్ ఇన్స్పెక్షన్ టీం సెలక్షన్లో ఏకపక్షంగా వ్యవహరించిన ఏ ఎం ఓ

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు13(ప్రభాత ఉదయం)**

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుండి వచ్చిన ఆదేశాలు ఏమిటంటే గత సంవత్సరం ఎంపిక చేసిన డిస్టిక్ పానల్ ఇన్స్పెక్షన్ టీం ను కొనసాగించాలని వొచ్చిన ఆర్డర్స్ ను పక్కకు నెట్టి డి ఆర్ పి కొందరి యూనియన్ నాయకుల ప్రోద్బలంతో ఏ ఎం ఓ పై నుండి వొచ్చిన ఆదేశాలను పక్కకు పెట్టి మరీ సొంత నిర్ణయంతో అప్లై చేయకున్నా తనకు కావాల్సిన వారిని ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీంలో ఉండాలని కోరిక తో ఎలాంటి నియమ నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. దీనిని ఎస్ జి టి యు జోగులాంబ గద్వాల జిల్లా శాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నచోట ఎఫ్ ఎల్ ఎన్ కంపిటేషన్ కు సెలెక్ట్ అయినా పాఠశాలల నుండి ఉపాధ్యాయులను నిబంధనలకు విరుద్దంగా ఎంపిక చేయడం జరిగింది...కానీ ఎందరో అనుభవం కలిగిన సీనియర్ ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు అప్లై చేసుకున్న వారిని ఉద్యేశ పూర్వకంగా పక్కకు పెట్టడం వెనక ఏ ఎం ఓ కు బంధుప్రీతి కనబడుతుందన్నారు.అయినా గత సంవత్సరం టీమ్స్ ను పారదర్శకంగా చేసిన వాటిని మొత్తానికి రద్దు రాష్ట్రంలో ఎక్కడ చేయలేదు కానీ మన జోగులాంబ గద్వాల జిల్లాలో చేయవలసిన అవసరం ఎందుకొచ్చింది...ఎలాంటి కమిటీ లేకుండా నియమ,నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించిన ఏ ఎం ఓ పై చర్యలు తీసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ జి టి యు శాఖ డిమాండ్ చేసింది.

# తెల్లాపూర్‌లో రూ.48 కోట్లతో ఆధునిక ప్రభుత్వ పాఠశాల

**ఆగస్టు 17న భూమిపూజ..ఎకరా స్థలంలో కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన..**


**పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య ఉచితంగా అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, ఆగస్టు 13 (ప్రభాత ఉదయం)**





పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా తెల్లాపూర్‌లో రూ.48 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని తెల్లాపూర్‌లో ఎకరా విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్యాబోధన అందించనున్నట్లు వెల్లడించారు. గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి పాఠశాల నిర్మించనున్న తెల్లాపూర్‌లోని సర్వే నంబర్ 323, గద్దర్ విగ్రహం వెనుక ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన స్థల పరిస్థితులు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, నిర్మాణ ప్రణాళిక తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ విద్య అందించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు.ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి సమానమైన, నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని అన్నారు.ఒకే ప్రాంగణంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందించడం ద్వారా విద్యార్థులకు నిరంతర విద్యా వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలను పాఠశాలలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. విశాలమైన ఆటస్థలాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, అత్యాధునిక సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సమృద్ధిగా పుస్తకాలతో లైబ్రరీలు, ఇతర ఆధునిక విద్యా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత వంటి అంశాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయనున్నట్లు చెప్పారు.పెరుగుతున్న జనాభా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తెల్లాపూర్ ప్రాంతంలో ఆధునిక ప్రభుత్వ పాఠశాల అవసరం ఉందని, ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే పరిసర ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వందలాది మంది విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఆగస్టు 17న నూతన ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెల్లడించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సూచించారు.తెల్లాపూర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈ పాఠశాల భవిష్యత్ తరాలకు విద్యా కేంద్రంగా నిలవడంతో పాటు, ప్రభుత్వ విద్యా రంగంలో నూతన ప్రమాణాలకు నాంది పలుకుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జూరాల గేట్లు మూసివేత

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు13(ప్రభాత ఉదయం)**

ఎగువన ఉన్న కర్ణాటక జలాశయాల నుంచి జూరాల డ్యాంకు వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో గురువారం ఉదయం జూరాల గేట్లు మూసి వేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. గత రెండు రోజులుగా జూరాలకు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతూ తగ్గు ముఖం పట్టింది. గురువారం సాయంత్రానికి జూరాల ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 12,500 క్యూసెక్కులు వస్తుంది. ఇన్ ఫ్లో పూర్తిగా తగ్గటడంతో జూరాల డ్యాం గేట్లును మూసివేసి, జలవిద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318. 516 మీటర్లు కాగా ప్రస్తుతం 317. 60 మీటర్లుగా నమోదయింది. జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టిఎంసిలుకాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 7. 836 టీఎంసీలు ఉంది. జూరాల మీద ఆదారపడి ఉన్న లిఫ్టులకు, కాలువలకు సాగునీటిని వదులుతున్నారు.